indiavidya.com

Total no. of Printed Pages : 32
ముద్రించిన మొత్తం పేజీలు : 32

BOOKLET **A**
బుక్‌లెట్

Hall Ticket No. / హాల్ టికెట్ నెంబరు

Signature of Invigilator / పర్యవేక్షకుని సంతకం

# TET-111-EM/TM

Time : 2 Hours, 30 Minutes
సమయం : 2 గం॥ 30 ని॥ లు

Max. Marks : 150
గరిష్ఠ మార్కులు : 150

**Instructions to the candidates :**
అభ్యర్థులకు సూచనలు :

1. Write your Hall Ticket number in the box provided at the left side of the booklet immediately after receiving the Test Booklet.
పరీక్షా బుక్‌లెట్‌ను తీసుకొన్న వెంటనే బుక్‌లెట్ ఎడమవైపు భాగంలో ఉన్న బాక్సులో మీ హాల్ టికెట్ నెంబరు రాయాలి.
2. Check whether the Test Booklet contains as many pages as are printed on the top of this page.
ఈ పేజీ పై భాగంలో ముద్రించిన విధంగా పరీక్షా బుక్‌లెట్‌లో అన్ని పేజీలు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలి.
3. Check whether all pages are printed properly. Do not remove any pages from the Test Booklet.
పరీక్షా బుక్‌లెట్‌లోని అన్ని పేజీల్లో ముద్రణ సరిగా ఉందో లేదో సరిచూసుకోవాలి. పరీక్షా బుక్‌లెట్ లోని ఏ ఒక్క పేజీని తీసివేయకూడదు.
4. Indicate your answers on the given OMR answer sheet only. Read the instructions given on both sides of the OMR answer sheet and follow them accordingly. Do not write the answers in the Test Booklet.
మీ సమాధానాలు ఇచ్చిన OMR సమాధాన పత్రంలోనే గుర్తించాలి. OMR సమాధాన పత్రానికి ఇరువైపులా ఇచ్చిన సూచనలను చదివి తదనుగుణంగా పాటించాలి. పరీక్షా బుక్‌లెట్‌లో సమాధానాలు రాయకూడదు.
5. This Test Booklet consists of 150 multiple choice questions. Answer all questions. Each question carries one (1) mark only.
ఈ పరీక్షా బుక్‌లెట్‌లో 150 బహుళైచ్ఛిక ప్రశ్నలున్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు (1) మాత్రమే ఉంటుంది.
6. Do not do any rough work in the Test Booklet. Use only the white paper provided at the end of the question booklet for rough work.
పరీక్షా బుక్‌లెట్‌లో ఎలాంటి చిత్తు పని చేయకూడదు. పరీక్షా బుక్‌లెట్ చివరలో ఇచ్చిన తెల్ల కాగితాన్ని మాత్రమే చిత్తు పనికై వినియోగించాలి.
7. After completion of the examination, hand over the OMR answer sheet to the Hall Superintendent without fail.
పరీక్ష పూర్తి అయిన వెంటనే OMR సమాధాన పత్రాన్ని హాలు సూపరింటెండెంట్‌కు తప్పని సరిగా అందజేయాలి.
8. Candidate will not be permitted to leave the examination hall till the completion of the stipulated examination time.
నిర్దేశించిన పరీక్షా సమయం పూర్తి కాకుండా పరీక్షా గదిని విడిచి వెళ్ళేందుకు అభ్యర్థిని అనుమతించరు.

indiavidya.com

BOOKLET A

## PART-I
## CHILD DEVELOPMENT AND PEDAGOGY

1. A child who uses both its hands to hold a toy, gradually holds the toy with its fingers. This can be best explained by this developmental principle.
   (1) Interaction
   (2) Development is predictable
   (3) Individual differences
   (4) Development proceeds from general to specific

   రెండు చేతులతో బొమ్మను పట్టుకొనే శిశువు క్రమేపి తన చేతివ్రేళ్ళతో బొమ్మను పట్టుకోగలుగుతుంది. దీనిని ఈ వికాస సూత్రం ద్వారా సరిగా వివరించవచ్చు
   (1) పరస్పర చర్య
   (2) వికాసంను ప్రాగుక్తీకరించవచ్చు
   (3) వైయక్తిక భేదాలు
   (4) వికాసం సాధారణం నుండి నిర్దిష్టం వైపు కొనసాగుతుంది

2. Comparatively, emotions shift easily in ................
   (1) childhood
   (2) infancy
   (3) adolescence
   (4) puberty

   తులనాత్మకంగా ఉద్వేగాలు ఈ దశలో సులభంగా మార్పు చెందుతాయి
   (1) బాల్యదశ
   (2) శైశవ దశ
   (3) కౌమార దశ
   (4) యౌవనారంభ దశ

3. The modification of existing knowledge structures as a result of exposure to new information or experiences is ..........
   (1) accommodation
   (2) assimilation
   (3) schema
   (4) equilibration

   నూతన సమాచారం లేదా అనుభవాల పరిచయం వలన ప్రస్తుత జ్ఞాన నిర్మాణాలలో జరిగే పరివర్తన .........
   (1) అనుగుణ్యం
   (2) సాంశీకరణం
   (3) స్కీమా
   (4) సమతుల్యత

4. A child of class I obeys the orders of the elders to avoid punishment. The child is in this stage of the Kohlberg's moral development.
   (1) Stage I of premoral level
   (2) Stage II of premoral level
   (3) Stage III of conventional morality
   (4) Stage IV of conventional morality

   ఒకటవ తరగతిలోని శిశువు శిక్షను తప్పించుకొనుటకు పెద్దల ఆదేశాలను పాటిస్తాడు. ఈ శిశువు కోల్‌బర్గ్ నైతిక వికాసంలోని ఈ దశలో ఉన్నాడు.
   (1) పూర్వ నైతిక స్థాయిలోని ఒకటవ దశ
   (2) పూర్వ నైతిక స్థాయిలోని రెండవ దశ
   (3) సాంప్రదాయ నైతికత స్థాయిలోని మూడవ దశ
   (4) సాంప్రదాయ నైతికత స్థాయిలోని నాలుగవ దశ

indiavidya.com

indiavidya.com



5. One of the following perspectives proposes that all children have an innate language acquisition device which is responsible for language acquisition called the ..........
(1) nativist perspective
(2) humanistic perspective
(3) behavioristic perspective
(4) socio-cultural perspective

క్రింది దృక్పథాలలో ఒకటి భాష సముపార్జనకు కారణమైన సహజ భాష సముపార్జన సాధనం శిశువులందరిలో ఉంటుందని ప్రతిపాదిస్తుంది.
(1) నేటివిస్ట్ దృక్పథం
(2) మానవతావాద దృక్పథం
(3) ప్రవర్తనావాద దృక్పథం
(4) సామాజిక-సాంస్కృతిక దృక్పథం

6. One of the following speaks about the social expectations for every stage of development.
(1) developmental tasks
(2) developmental hazards
(3) conflicts
(4) cognitive abilities

ప్రతి వికాస దశలో సమాజం ఆశించే ప్రవర్తనల గురించి క్రింది వానిలో ఒకటి ప్రస్తావిస్తుంది
(1) వికాస కృత్యాలు
(2) వికాస ఆపదలు
(3) సంఘర్షణలు
(4) జ్ఞానాత్మక సామర్థ్యాలు

7. Pick the correct statement from the following.
(1) Physical health is important than mental health.
(2) Mental health is important than physical health.
(3) Physical and mental health are interrelated and both are important.
(4) Mental health is important for intellectuals and physical health is important for labourers.

క్రింది వాటిలో సరైన ప్రవచనాన్ని గుర్తించండి.
(1) మానసిక ఆరోగ్యం కంటే శారీరక ఆరోగ్యం ముఖ్యమైనది
(2) శారీరక ఆరోగ్యం కంటే మానసిక ఆరోగ్యం ముఖ్యమైనది
(3) శారీరక, మానసిక ఆరోగ్యం పరస్పర సంబంధమైనవి మరియు రెండూ ముఖ్యమైనవి
(4) మేధావులకు మానసిక ఆరోగ్యం ముఖ్యం, శ్రామికులకు శారీరక ఆరోగ్యం ముఖ్యం

8. The performance of a student is less than his aptitude in Mathematics. He requires ..........
(1) extra coaching
(2) training in memory techniques
(3) best teaching
(4) guidance

ఒక విద్యార్థి గణిత నిష్పాదన అతని సహజ సామర్థ్యం కన్నా తక్కువ కలదు. అతనికి కావలసినది
(1) అదనపు కోచింగ్
(2) స్మృతి టెక్నిక్‌లలో శిక్షణ
(3) ఉత్తమ బోధన
(4) మార్గదర్శకత్వం

indiavidya.com



9. 'Prediction' is the characteristic of the following psychological concept.

(1) Interest

(2) Attitude

(3) Creativity

(4) Aptitude

'ప్రాగుక్తీకరణ' ఈ మనోవైజ్ఞానిక భావన యొక్క లక్షణం

(1) అభిరుచి

(2) వైఖరి

(3) సృజనాత్మకత

(4) సహజ సామర్థ్యం

10. A classroom teacher would like to know the opinion of class X students on certain issues. The appropriate method to know the opinion is ........

(1) case study

(2) observation

(3) interview

(4) attitude

ఒక తరగతి ఉపాధ్యాయుడు కొన్ని నిశ్చితాంశాలపై పదవ తరగతి విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోవాలను కుంటాడు. ఇందు కోసం ఉపయోగించ వలసిన సరయిన పద్ధతి

(1) వ్యక్తి అధ్యయన పద్ధతి

(2) పరిశీలన

(3) పరిపృచ్ఛ

(4) వైఖరి

11. Relation between intelligence and creativity is ............

(1) positive

(2) negative

(3) no specific relation

(4) positive in students having an above average I.Q.

సృజనాత్మకత మరియు ప్రజ్ఞ మధ్య గల సంబంధం

(1) ధనాత్మక

(2) ఋణాత్మక

(3) నిర్దిష్టసంబంధం లేదు

(4) సగటు ప్రజ్ఞాలబ్ధి కన్నా ఎక్కువ కలిగిన విద్యార్థులలో ధనాత్మకత

12. Learning outcome depends upon the following.

(1) learner, learning material, learning process and teacher

(2) learning material, learning process and teacher

(3) learner, learning material and teacher

(4) learning process and teacher

అభ్యసన ఫలితం క్రింది వాటిపై ఆధార పడుతుంది

(1) అభ్యాసకుడు, అభ్యసన సామాగ్రి, అభ్యసన ప్రక్రియ, ఉపాధ్యాయుడు

(2) అభ్యసన సామాగ్రి, అభ్యసన ప్రక్రియ, ఉపాధ్యాయుడు

(3) అభ్యాసకుడు, అభ్యసన సామాగ్రి, ఉపాధ్యాయుడు

(4) అభ్యసన ప్రక్రియ మరియు ఉపాధ్యాయుడు

indiavidya.com



13. One of the following methods is more suitable to teach the heterogenous group of students for self-paced learning.

(1) lecture method
(2) historical method
(3) programmed instruction method
(4) loud reading method

క్రింది వాటిలో స్వయం అభ్యసనా గమనం కోసం విషమ జాతి సమూహ విద్యార్థులకు బోధించుటకు తగిన పద్ధతి

(1) ఉపన్యాస
(2) చారిత్రాత్మక
(3) కార్యక్రమయుత బోధన
(4) ప్రకాశ పఠనం

14. A child is not able to learn a task properly because of nonattainment of age. The learning factor involved is ...........

(1) cognitive
(2) personal
(3) environmental
(4) social

సరయిన వయసు రానందు వలన ఒక శిశువు కృత్యాన్ని సరిగా చేయలేక పోతుంది. ఇందులో ఇమిడి ఉన్న అభ్యసన కారకం

(1) జ్ఞానాత్మక
(2) వ్యక్తిగత
(3) పరిసర
(4) సామాజిక

15. "Law of exercise" is the contribution of this school.

(1) Behaviorism
(2) Constructivism
(3) Gestalt school
(4) Psychoanalysts

'అభ్యాస నియమం'ను ఈ సంప్రదాయం ఏర్పరచింది

(1) ప్రవర్తనా వాదం
(2) నిర్మాణాత్మక వాదం
(3) గెస్టాల్టు స్కూల్
(4) మనో విశ్లేషకులు

16. Three students of class IX stand in $1^{st}$, $2^{nd}$ and $3^{rd}$ positions interchangeably in all their achievement tests. All the time they feel jealous of one another.

In this case, the teacher needs to concentrate on this domain for their healthy development.

(1) conative
(2) affective
(3) psychomotor
(4) cognitive

తొమ్మిదవ తరగతిలోని ముగ్గురు విద్యార్థులు అన్ని సాధన పరీక్షలలో 1, 2, 3 స్థానాలలోకి మారుతుంటారు. ఎల్లప్పుడు వారు ఒకరి పై ఒకరు ఈర్ష్య పడుతుంటారు.

ఈ సందర్భంలో ఉపాధ్యాయుడు విద్యార్థుల ఆరోగ్యకరమైన వికాసానికి ఈ రంగం పై దృష్టి సాధించాలి.

(1) క్రియాత్మక
(2) భావాత్మక
(3) మానసిక-చలనాత్మక
(4) జ్ఞానాత్మక

indiavidya.com



17. Involvement of the learner ..........
(1) is active in R–S conditioning than in S–R conditioning
(2) is active in S–R conditioning than in R–S conditioning
(3) is active in both S–R and R–S conditionings
(4) is passive in both S–R and R–S conditionings

అభ్యాసకుడు పాల్గొనేది
(1) S–R నిబంధనంలో కంటే R–S నిబంధనంలో క్రియాత్మకంగా ఉంటుంది.
(2) R–S నిబంధనంలో కంటే S–R నిబంధనంలో క్రియాత్మకంగా ఉంటుంది.
(3) S–R, R–S నిబంధనాలు రెండింటిలోను క్రియాత్మకంగా ఉంటుంది.
(4) S–R, R–S నిబంధనాలు రెండింటిలోను నిష్క్రియాత్మకంగా ఉంటుంది.

18. Essential component of learning is
(1) experience
(2) teaching
(3) objectives
(4) guidance

అభ్యసనంలో తప్పనిసరిగా ఉండవలసిన అంశం
(1) అనుభవం
(2) బోధన
(3) లక్ష్యాలు
(4) మార్గదర్శకత్వం

19. According to Vygotsky, children's self-directed speech is called ..........
(1) private speech
(2) egocentric speech
(3) culture-oriented speech
(4) social speech

వైగాట్స్కీ ప్రకారం పిల్లల స్వయం నిర్దేశిత భాష
(1) వ్యక్తిగత భాష
(2) అహం కేంద్రక భాష
(3) సంస్కృతి పరమైన భాష
(4) సాంఘిక భాష

20. A teacher and two to four student form a collaborative group and tak turns in leading dialogues on th content of a text. It is called ..........
(1) reciprocal teaching
(2) remedial teaching
(3) extended teaching
(4) cooperative learning

ఒక ఉపాధ్యాయుడు, ఇద్దరు నుండి నలుగురు విద్యార్థులు ఒక సహకార సమూహంగా ఏర్పడి పాఠ్యగ్రంథ విషయంపై జవాబు సూచక డైలాగులను వంతుల వారిగా చెప్పడం
(1) పరస్పర బోధన
(2) ప్రత్యుపాయ బోధన
(3) విస్తార బోధన
(4) సహకార అభ్యసనం

21. A student of class V has learnt many things when the class teacher appreciated the behavior of his classmates. The learning theory involved is ..............
(1) insight learning
(2) social learning
(3) instrumental conditioning
(4) classical conditioning

ఒక ఐదవ తరగతి విద్యార్థి, తన తోటి విద్యార్థుల ప్రవర్తనను తరగతి ఉపాధ్యాయుడు ప్రశంసించడాన్ని గమనించడం ద్వారా ఎన్నో విషయాలను నేర్చుకున్నాడు. ఇక్కడ ఇమిడి ఉన్న అభ్యసన సిద్ధాంతం
(1) అంతర్దృష్టి అభ్యసనం
(2) సాంఘిక అభ్యసనం
(3) కార్యసాధక నిబంధనం
(4) సాంప్రదాయక నిబంధనం

indiavidya.com



22. Change in the neurological system of a person due to the process of memory is known as ...........

(1) engram

(2) genetical memory

(3) biogenetical memory

(4) linguistic memory

స్మృతి ప్రక్రియ వలన వ్యక్తి నాడీ వ్యవస్థలో వచ్చిన మార్పును ఇలా అంటారు

(1) ఎన్‌గ్రామ్

(2) జన్యు స్మృతి

(3) జీవ-జన్యుస్మృతి

(4) భాషాశాస్త్ర స్మృతి

23. A class VIII rural student learns the periodic table in a similar fashion to learning 'VIBGYOR', the colours of the rainbow. The technique involved in this learning is .........

(1) mnemonics

(2) paired association

(3) ideas association

(4) word association

ఎనిమిదో తరగతి చదువుతున్న ఒక గ్రామీణ విద్యార్థి ఇంద్ర ధనుస్సులోని రంగులను 'VIBGYOR' అని ఎలాగైతే నేర్చుకుంటాడో అదేవిధంగా పిరియాడిక్ టేబుల్‌ను నేర్చుకుంటాడు. ఈ అభ్యసనంలో యిమిడి ఉన్న టెక్నిక్

(1) నెమోనిక్స్

(2) ద్వంద్వ సంసర్గం

(3) భావాల సంసర్గం

(4) పద సంసర్గం

24. To carry out the provisions of the RTE Act, 2009, 'funding' is the responsibility of .............

(1) the central government

(2) the state government

(3) SSA and RMSA

(4) both central and state governments

బాలల విద్యాహక్కు చట్టం, 2009 లోని అంశాలను అమలు చేయుటకు కావలసిన 'నిధి'ని సమకూర్చ వలసిన బాధ్యత దీనిపై ఉన్నది.

(1) కేంద్ర ప్రభుత్వం

(2) రాష్ట్ర ప్రభుత్వం

(3) యస్. యస్. ఎ. మరియు ఆర్. యమ్. ఎస్. ఎ.

(4) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

25. As per the NCF–2005, assessment at Class I and II is ..........

(1) no test in any form

(2) oral test

(3) a simple written or oral test

(4) based on the syllabus

జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం–2005 ప్రకారం ఒకటి, రెండు తరగతులల్లో ఉండవలసిన మదింపు

(1) ఎలాంటి పరీక్ష లేకుండుట

(2) మౌఖిక పరీక్ష

(3) సరళమైన రాత లేదా మౌఖిక పరీక్ష

(4) సిలబస్ ఆధారంగా

indiavidya.com



26. One of the following indicates the learner's higher cognitive ability.
(1) Retention
(2) Reasoning
(3) Imitation
(4) Observation

క్రింది వానిలో ఒకటి అభ్యాసకుని అధిక జ్ఞానాత్మక సామర్థ్యాన్ని సూచిస్తుంది.
(1) నిలుపుదల
(2) వివేచనం
(3) అనుకరణ
(4) పరిశీలన

27. One of the following is the reason for learning disability.
(1) Possessing I.Q. less than 70
(2) Inappropriate teaching
(3) Comitting errors in solving the problems
(4) Defect in the perceptual process

క్రింది వానిలో ఒకటి అభ్యసనా వైకల్యానికి కారణం
(1) ప్రజ్ఞాలబ్ధి 70 కంటే తక్కువగా ఉండుట
(2) బోధన సరిగా లేకుండుట
(3) సమస్యలను సాధించుటలో తప్పులను చేయుట
(4) ప్రత్యక్షాత్మక ప్రక్రియా లోపం

28. Innovative way of problem solving is mostly observed in this learning.
(1) S–R conditioning
(2) R–S conditioning
(3) Insight learning
(4) Social learning

సమస్యా పరిష్కారంలో నూతన పద్ధతిని ఈ అభ్యసనంలో ఎక్కువగా పరిశీలించవచ్చును
(1) S–R నిబంధనం
(2) R–S నిబంధనం
(3) అంతర్ దృష్టి అభ్యసనం
(4) సాంఘిక అభ్యసనం

29. One of the following actions of a teacher indicates that he is a good leader.
(1) doing things right
(2) doing the right things
(3) setting the things right
(4) asking to do right things

ఉపాధ్యాయుడి ఈ చర్యల్లో ఒకటి అతనిని మంచి నాయకునిగా సూచిస్తుంది
(1) పనులను చక్కగా చేయుట
(2) సరియైన పనులను చేయుట
(3) పనులను చక్కబెట్టుట
(4) సరియైన పనులను చేయమని అడుగుట

30. A child comforts another child who is crying by offering her toy. The behavior of the child who tried to comfort the other child represents ....
(1) social development
(2) social and emotional development
(3) emotional development
(4) cognitive development

ఒక శిశువు ఏడుస్తున్న వేరొక శిశువుకు తన బొమ్మను ఇచ్చుట ద్వారా ఓదార్చినది ఓదార్చేందుకు ప్రయత్నించిన శిశువు ప్రవర్తన దీనిని తెలుపుతుంది.
(1) సాంఘిక వికాసం
(2) సాంఘిక మరియు ఉద్వేగ వికాసం
(3) ఉద్వేగ వికాసం
(4) జ్ఞానాత్మక వికాసం

indiavidya.com

## PART-II
## LANGUAGE I - TELUGU

**BOOKLET A**

**31-35** కింది గద్యాన్ని చదివి **31** నుండి **35** వరకు ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

రోడ్డు అనేది తెలుగువాళ్ళ అ ప్రయత్నంగా వాడే **1** ....... మాటల్లో ఒకటి. మనకి పర్లీగ్గా తెచ్చి పడేసిన పదార్థాల్లో రోడ్డు కూడా ఉంది. సాధారణంగా శకటాలు కూడా వెళ్లడానికి వీలుండి, రంగుమారి ఉన్నప్పుడు మాత్రమే, ఏదన్నా మార్గాన్ని రోడ్డు అంటారు. రోడ్డును గురించిన పుస్తకాలు తెలుగులో లేవు. రోడ్డులాంటి అధమ విషయం గురించి రాస్తే, కావ్యంకూడా నీచం అయిపోవచ్చు గదా అనే **2** ........ చొప్పున సమర్థులు దాన్ని వొదిలేసి ఉంటారు. కాని, ఆ సంగతి తెలియక పోవడం వల్ల గావును, అన్యభాషల్లో వాళ్లు రోడ్డును గురించి వందలాదిగా పుస్తకాలు ప్రచురించారు. మానవోపయోగ కరంగా ఉండే వృత్తాంతాలు ఏవైనా సరే గ్రంథస్థం అయినప్పుడు, పండితులు దుర్ముహూర్తం లేకుండా చుసుగుని క్షమించి పారెయ్యడం మంచిది. నేలబారు రచన మాత్రం చేయ గల అస్మదాదులకి రోడ్డు సరిపడ్డ విషయం. ఏమంటే ఇందులో నేలవిడిచి సాము అవసరం లేదు. చాలా పూర్వకాలంలోనే మనుష్యులు నడవడానికీ, గుర్రపు దశాలు వెళ్లడానికీ కూడా, అనేక దేశాల్లో శాశ్వత మార్గాలు ఉండి ఉన్నట్టు తెలిసినా, రోడ్డు అనేమాట పుటె ఆట్టే కాలం కాలేదు. 1736 లో పార్లమెంటు సభకి ఓ ప్రభువు తనబండి మీదా వెడుతూండగా, అప్పటి లండన్ బురద వీథుల్లో ఒక చోట ఉన్న ఊబిలో ఆయన బండీ యావత్తు దిగబడి ఊరుకుందట. ఈ రెండు వందల ఏళ్లలోనూ, ఇతర దేశాల్లో జనం రోడ్లని గురించి చేసిన ఆలోచనా, చూపెట్టిన ఆ చరణా సాధించిన అభివృద్ధీ మనకి తెలుస్తూన్నప్పుడు, అందరూ రోడ్డును గురించి **3** ............ రేగేటట్లు ప్రచారం చేసుగుని కాంగ్రెసులు కూడా జరుపుతూన్నప్పుడు, రోడ్డు అనేవిషయాన్ని మనం కొట్టి పారెయ్యడానికి వీల్లేదు. అసలు అనుక్షణం కాళ్లకి చుట్టుగుని ఉండే విషయాన్ని, పారెయ్యడం శక్యమూ కాదు, శౌర్యమూ కాదు.

**31.** ఈ గద్యంలోని మొదటి ఖాళీలో సరయిన మాట

(1) తెలుగు

(2) ఫ్రెంచి

(3) ఇంగ్లీషు

(4) సంస్కృతం

**32.** ఈ గద్యంలోని రెండవ ఖాళీలో సరయిన మాట

(1) సాహసం

(2) భీతి

(3) సంతోషం

(4) దుఃఖం

**33.** ఈ గద్యంలోని మూడవ ఖాళీలో సరయిన మాట

(1) జుట్టు

(2) ధూసరం

(3) పౌరుషం

(4) దుమ్ము

**34.** ఈ గద్యంలో వాడిన జాతీయం

(1) అధమ విషయం

(2) దుర్ముహూర్తం

(3) నేలవిడిచిసాము

(4) యావత్తూ

**35.** సమర్థులు రోడ్డు గురించి రాయకపోవడానికి కారణం

(1) రోడ్డులాంటి ఉత్తమ విషయం గురించి రాస్తే కావ్యంకూడా నీచం అయిపోతుంది

(2) రోడ్డులాంటి అధమ విషయం గురించి రాస్తే కావ్యంకూడా ఉత్తమం అయిపోతుంది

(3) రోడ్డులాంటి ఉత్తమ విషయం గురించి రాస్తే కావ్యంకూడా ఉత్తమం అయిపోతుంది

(4) రోడ్డులాంటి అధమ విషయం గురించి రాస్తే కావ్యంకూడా నీచం అయిపోతుంది

indiavidya.com



**36** నుండి **40** వరకు ప్రశ్నలకు కింది పద్యాన్ని చదివి సమాధానాలు గుర్తించండి.

సరిబేసైరిపుడేల భాస్కరులు భాషానాథ పుత్రావసుం
ధర నందొక్కడు మంత్రియయ్యె వినుకొండన్ రామయామాత్య భా
స్కరుడో ఔనయితే సహస్ర కరశాఖ ల్లేవే ఉన్నవే
తిరమ్మైదానము చేయుచో రిపుల హేతిన్ వ్రేయుచో వ్రాయుచో

**36.** సరిసంఖ్యలో ఉన్న భాస్కరులు బేసి సంఖ్యకు మారడానికి కారణం

(1) ఒక భాస్కరుడు భూమి పై మంత్రి అయ్యాడు

(2) రామయామాత్యుడు ఆకాశంలో మరొక భాస్కరుడయ్యాడు

(3) ఒక భాస్కరుడు భూమి పై రామయామాత్యుడుగా జన్మించాడు

(4) పన్నెండుగురు భాస్కరులు పదముగ్గురయ్యారు.

**37.** రామయామాత్య భాస్కరుడు భాస్కరుడు కాడన్న అనుమానానికి కారణం

(1) దుర్నిరీక్ష్యంగా ప్రకాశించడం లేదు

(2) వేయి తలలు లేవు

(3) వేయి కళ్లు లేవు

(4) వేయి చేతుల్లేవు

**38.** 'రిపుల హేతిన్ వ్రేయుచో' అన్న వాక్యంలో హేతి అన్నమాటకు అర్థం

(1) గద

(2) ఖడ్గం

(3) శూలం

(4) పరశువు

**39.** ఈ పద్య వృత్తం

(1) శార్దూలం

(2) చంపకమాల

(3) మత్తేభం

(4) ఉత్పలమాల

**40.** ఈ పద్యంలో యతిమైత్రి ఈ అక్షరాలకు

(1) స–షా, oధ–oడ, స్క–ఖ, తి–తి

(2) స–భా, ధ–కొ, స్క–శా, తి–హే

(3) స–స్క, ధ–య్యె, స్క–స్ర, తి–రి

(4) స–భ, ధ–య, స్క–హ, తి–చో

indiavidya.com



**41.** గురజాడ 'కన్యాశుల్కం', 'దిద్దుబాటు' ఈ ప్రక్రియలకు చెందిన రచనలు

(1) కావ్యం, నాటకం

(2) కథానిక, నవల

(3) నవల, నాటకం

(4) నాటకం, కథానిక

**42.** 'ఉభయకవి మిత్రుడు' అన్న బిరుదం ఉన్న కవి

(1) నన్నయ భట్టు

(2) తిక్కన సోమయాజి

(3) ఎర్రాప్రెగ్గడ

(4) వేములవాడ భీమకవి

**43.** 'గ్లాసు పగిలింది' అనే వాక్యంలోని క్రియ

(1) అసమాపక క్రియ

(2) అకర్మక క్రియ

(3) సకర్మక క్రియ

(4) చేదర్థక క్రియ

**44.** 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా చాలామందికి పారతంత్ర్యం పోలేదు' అన్న వాక్యంలోని అసమాపక క్రియ

(1) శత్రర్థక క్రియ

(2) ఆనంతర్యార్థక క్రియ

(3) అప్యర్థక క్రియ

(4) క్త్వార్థక క్రియ

**45.** 'రేపు పరీక్ష జరగవచ్చు' అన్న వాక్యం

(1) అనుమత్యర్థక వాక్యం

(2) నిషేధార్థక వాక్యం

(3) నిశ్చయార్థక వాక్యం

(4) సంభావనార్థక వాక్యం

**46.** 'రవి తన పనేదో తాను చేసుకుంటానన్నాడు' అన్న వాక్యం

(1) ప్రత్యక్ష వాక్యం

(2) పరోక్ష వాక్యం

(3) కర్మణి వాక్యం

(4) క్రియా రహిత వాక్యం

**47.** వర్ణమాల ప్రకారం సరయిన వరుస

(1) చ, క, ట, త, ప

(2) క, ట, త, ప, చ

(3) క, త, ట, చ, ప

(4) క, చ, ట, త, ప

indiavidya.com

indiavidya.com


48. 'కొలకులు' అన్న బహువచన పదానికి ఏకవచన రూపం

(1) కొలకు

(2) కొలను

(3) కొలికి

(4) కొలక

49. సరయిన వర్ణక్రమం

(1) అష్ఠ వ్యస్థం

(2) అష్ట వ్యస్థం

(3) అష్ఠ వ్యస్తం

(4) అష్టవ్యస్తం

50. ద్రుత ప్రకృతికం కాని మాట

(1) కంటె

(2) బాలుడు

(3) నేను

(4) తాను

51. 'సూది' అన్న మాటకు ఇంజెక్షన్ అనే అర్థం ఏర్పడింది. ఇక్కడ జరిగిన అర్థ పరిణామం

(1) లక్ష్యార్థ సిద్ధి

(2) అర్థ సంకోచం

(3) అర్థవ్యాకోచం

(4) అర్థాపకర్ష

52. సర్పం అన్న మాటకు సరయిన పర్యాయ పదాలు

(1) పాము, భుజగం, లూత

(2) ఆశీవిషం, విషధరం, కాకోదరం

(3) పన్నగం, ఉరగం, మెకం

(4) కురంగం, సారంగం, భుజంగమం

53. ఆకాశపురాణం అనే జాతీయానికి అర్థం

(1) అష్టాదశ పురాణాలలో ఒకటి

(2) అష్టాదశ ఉపపురాణాలలో ఒకటి

(3) అర్థం పర్థం లేని ఊక దంపుడు ప్రసంగం

(4) ఆకాశాన్ని గురించి చెప్పే గ్రంథం

54. క్రియారహితం కాని వాక్యం

(1) గిరిజనులు అమాయికులు

(2) సముద్రపులోతు అనంతం

(3) ఊబిలో దిగకూడదు

(4) కుచేలుడు శ్రీకృష్ణుని స్నేహితుడు

indiavidya.com

indiavidya.com



55. పుస్తక నిధి నిర్వహణలో ఉపాధ్యాయుడు పాటించవలసిన మెలకువల్లో ఒకటి

(1) కొన్న ప్రతి పుస్తకాన్ని అలమరలో దాచి ఉంచాలి

(2) పుస్తక ప్రచురణ సంస్థల నుండి కాటలాగులు తెప్పించుకోవాలి

(3) విద్యార్థులందరికీ పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

(4) కవుల నుండి రచయితల నుండి ఉచిత ప్రతులు పొందాలి

56. రాజకీయ, సాంస్కృతిక కారణాల వల్ల ఒక భాష ఇతరభాషలపై ప్రభావం చూపుతుంది అనడానికి ఉదాహరణ.

(1) తెలంగాణా ప్రాంతంలో ఆంగ్ల ప్రభావం

(2) ప్రాచీన తెలుగు సాహిత్యం పై సంస్కృత ప్రభావం

(3) ఆధునిక ఆంగ్ల సాహిత్యం పై తెలుగు ప్రభావం

(4) సర్కారు జిల్లాల్లో ఉర్దూ ప్రభావం

57. తరగతి గదిలో ఉక్త లేఖనం చేయించే టప్పుడు ఉపాధ్యాయుడు జాగ్రత్త వహించవలసిన అంశం

(1) విద్యార్థులు రాసి ఊకొట్టిన తర్వాతనే మరో పదం చెప్పాలి

(2) విద్యార్థులు రాయడానికి వీలుగా పదాలను అనేకసార్లు పునరుక్తం చేయాలి

(3) విరామ చిహ్నాలు ఎక్కడ పెట్టాలో చెప్పాలి

(4) ఎక్కువ మంది విద్యార్థులు చేసిన దోషాలను సవరించడం కాని, నిర్దుష్ట రూపాలను నల్లబల్ల పై రాయడం కాని చేయాలి

58. 6 వ తరగతి తెలుగు వాచకంలో అల్లూరి సీతారామ రాజు పాఠాన్ని బోధించేటప్పుడు ప్రాజెక్టు పనిగా ఇవ్వదగిన అంశం

(1) వివిధ బుర్ర కథల సేకరణ

(2) అల్లూరి సీతారామ రాజు ఆత్మకథ సేకరణ

(3) వివిధ కథా పుస్తకాలు పఠించడం

(4) అల్లూరి సీతారామ రాజు పై వ్యాస రచన పోటి నిర్వహించడం

59. బహుళ తరగతి బోధనలో విద్యార్థులందరు నిర్దేశించిన అభ్యసన ప్రమాణాలు సాధించడంతో పాటు తమ అభ్యసన లోపాలను గుర్తించడానికి వీలుగా ఉపాధ్యాయుడు అనుసరించవలసిన పద్ధతి

(1) మానిటర్ సహాయంతో బోధన

(2) జట్టు కృత్యాల నిర్వహణ

(3) సమ వయస్కుల బోధన

(4) స్వయం అభ్యసన పద్ధతి

60. విరియాల కామసాని గూడూరు శాసనంలోని వృత్తాలు

(1) మూడు చంపకమాలలు, రెండు ఉత్పల మాలలు

(2) మూడు ఉత్పల మాలలు, రెండు మత్తేభాలు

(3) మూడు శార్దూలాలు, రెండు చంపకమాలలు

(4) రెండు చంపకమాలలు, మూడు ఉత్పల మాలలు

indiavidya.com



61. Choose the correct word to fill in the blank in the sentence.
Copper is ...... useful metal.
(1) a
(2) an
(3) the
(4) any

62. I <u>forget</u> his name.
In the above sentence the underlined word is a ..........
(1) noun
(2) verb
(3) conjunction
(4) pronoun

63. Identify the correct sentence.
(1) How far your house it is from here.
(2) You are doing that why?
(3) How far is it from here to your house?
(4) Where you are going now.

64. Choose the correct word to fill in the blank in the sentence.
Rama can speak ............
(1) fast
(2) wonderful
(3) fastly
(4) severely

65. If you combine the following two sentences,
a) He is strong.
b) He can work hard.
You will get :
(1) He can work hard because he is strong.
(2) He is strong when he can work hard.
(3) Though he is strong, he can work hard.
(4) Although he can work hard, he is strong.

66. To make <u>the past perfect tense</u>, we use this helping verb.
(1) have
(2) had
(3) has
(4) having

67. The opposite of 'equality' is ...........
(1) unequality
(2) disequality
(3) nonequality
(4) inequality

68. Identify the correctly spelt word.
(1) accomodation
(2) accommodation
(3) acommodation
(4) accommodetion

69. Choose the correct word to fill in the blank in the sentence.
We went ........... the market last Sunday.
(1) up
(2) onto
(3) to
(4) off

70. Choose the correct phrase to fill in the blank in the sentence.
They .......... living here since 1999.
(1) have been
(2) has been
(3) are being
(4) have being

71. Identify the 'positive degree' of the sentence.
Raju is taller than Amar.
(1) Amar is not tall as Raju.
(2) Amar is not so tall as Raju.
(3) Amar can be tall like Raju.
(4) Amar is as tall as Raju.

indiavidya.com

indiavidya.com



72. Identify the correct 'question tag' for the statement.
Your brother is a teacher, ..........
(1) is he
(2) isn't it?
(3) isnt he.
(4) isn't he?

73. What is the meaning of the word underlined in the sentence?
The water <u>glittered</u> in the sunlight.
(1) shone
(2) shine
(3) shown
(4) shining

74. If you combine the following two sentences,
a) She likes English.
b) She likes Mathematics.
You will get :
(1) She not only likes English, but also Mathematics.
(2) She likes not only English, but also Mathematics.
(3) Not only English but also she likes Mathematics.
(4) She likes English and not only Mathematics.

75. The 'reported' form of the sentence,
The teacher said to the pupils, "Listen.", is .............
(1) The teacher said the pupils to listen.
(2) The teacher told the pupils listen.
(3) The teacher asked the pupils to listen.
(4) The teacher suggested the pupils to listen.

76. Identify the question to get the answer.
Yes. We go there every year.
(1) Did you been to Ooty?
(2) Have been to Ooty ever?
(3) Did you go to Ooty never?
(4) Have you ever been to Ooty?

77. In a letter to an officer, the 'subscription' is ...........
(1) Yours sincerely,
(2) yours faithfully
(3) Yours faithfully,
(4) Yours' faithfully,

78. Identify the correct sentence that contains <u>all</u> the words in the box.

| sun, clouds, makes, the, the, us, for |
|---|

(1) The sun makes us for the clouds.
(2) The sun makes the clouds for us.
(3) The clouds makes the sun for us.
(4) The sun clouds makes for us.

indiavidya.com

79. Read the four parts of a sentence. They are marked A, B, C and D.
A) because it was interesting
B) interested in the book
C) that he could not put it down
D) he was so

The correct sequence of the parts is :
(1) D), B), C), A)
(2) B), C), A), D)
(3) A), C), B), D)
(4) D), C), A), B)

indiavidya.com



**80 to 84 :** Read the following passage and answer the questions given below.

John Ruskin says, "All books are divisible into two classes, the books of the hour and the books of all time."

Similarly some books are read by 95% of people for some years and then they are virtually forgotten. Take for example, 'detective' novels. We may not have heard about the authors of detective novels like Erle Stanley Gardner. Although the taste of readers is changing, 5% of people continue to read 'classics'. Mark Twain said, "A classic is a book which people praise but don't read."

Books are good companions and good counsellors. They are like good friends. As a good friend walks in when others walk out, books also walk in to console you. They offer the best solace you think of.

80. According to Ruskin, books can be divided into .......
(1) some categories
(2) three categories
(3) four categories
(4) two categories

81. According to this passage, ...........
(1) some books are read and forgotten
(2) very few books are read but forgotten
(3) most of the books are read but forgotten
(4) no book is read and forgotten

82. According to this passage, .........
(1) a majority of people read classics
(2) every reader reads classics
(3) more than half of the readers read classics
(4) a small percentage of people read classics

83. The writer of this passage compares books to ............
(1) friends
(2) classics
(3) time
(4) detectives

84. The writer of this passage says that books can make us ..............
(1) feel sad
(2) feel better
(3) feel dejected
(4) feel serious

indiavidya.com

indiavidya.com



85. Language games can consolidate the pupils' skills of ......

(1) listening and speaking only

(2) speaking and reading only

(3) reading and writing only

(4) listening, speaking, reading and writing

86. We teach a supplementary reader for ............

(1) learning pronunciation

(2) learning syntax

(3) extensive reading

(4) intensive reading

87. Read the question in the box given below :

> Choose the correct word to fill in the blank.
>
> Ravi goes to school ......... bicycle.
>
> a) by     b) on
>
> c) with     d) over

The above test item tests the ..........

(1) lexical item

(2) knowledge

(3) skill

(4) speech

88. At schools, teachers conduct unit tests, terminal exams and annual exams to ensure ............

(1) continuous and comprehensive evaluation

(2) summative evaluation

(3) diagnostic evaluation

(4) formation evaluation

89. In microteaching, the sequence of events is :

(1) Teacher trainees improve their spoken English.

(2) They prepare a microlesson plan, teach, get the feedback, replan and reteach.

(3) They teach, get the feedback, prepare a microlesson and reteach.

(4) They prepare a microlesson plan and improve their teaching.

indiavidya.com

90. One of the basic elements of spoken English is fluency. Fluency is the ability of a speaker ........

(1) to pause at the right place while speaking

(2) to speak fast

(3) to speak as fast as he can

(4) to speak as slowly as he can

indiavidya.com



91. There are three sectors in a pie-diagram. If the angles of two sectors are $80^0$ and $140^0$, then the angle of the third sector is ..............

ఒక వృత్తాకార రేఖాచిత్రాన్ని మూడు సెక్టారులుగా విభజించినారు. $80^0$ మరియు $140^0$ ల కోణాలతో రెండు సెక్టారులు ఏర్పడిన, మూడవ సెక్టరు కోణం

(1) $220^0$ (2) $60^0$

(3) $140^0$ (4) $80^0$

92. A cricket ball's cost is Rs. 36 and the cost of a cricket bat is 12½ times that of the cost of the cricket ball. The cost of the cricket bat (in rupees) is ...

ఒక క్రికెట్ బంతి ధర రూ. 36. క్రికెట్ బ్యాట్ ధర క్రికెట్ బంతి ధరకు 12½ రెట్లు అయినచో ఆ క్రికెట్ బ్యాట్ ధర (రూ. లలో)

(1) 450 (2) 350

(3) 550 (4) 650

93. The value of $\left(1^2-\frac{1}{3^2}\right)\left(1^2-\frac{1}{4^2}\right)\left(1^2-\frac{1}{5^2}\right)\ldots\ldots\left(1^2-\frac{1}{100^2}\right)$ is ........

$\left(1^2-\frac{1}{3^2}\right)\left(1^2-\frac{1}{4^2}\right)\left(1^2-\frac{1}{5^2}\right)\ldots\ldots\left(1^2-\frac{1}{100^2}\right)$ విలువ ....

(1) $\frac{101}{150}$ (2) $\frac{7}{150}$

(3) $\frac{9}{200}$ (4) $\frac{3}{100}$

94. In a $\Delta ABC$, if $\angle A = 90^0$ and $\angle B = 2\angle C$, then $\angle C$ is ...........

ఒక $\Delta ABC$ లో $\angle A = 90^0$, $\angle B = 2\angle C$ అయిన $\angle C$ విలువ ...........

(1) $15^0$ (2) $30^0$

(3) $45^0$ (4) $90^0$

95. The present age of a father is 42 years and of his son is 12 years. The ratio of age of the father to his son 2 years ago was ..............

తండ్రి, కుమారుల ప్రస్తుత వయస్సులు వరుసగా 42 సంవత్సరాలు, 12 సంవత్సరాలు అయినచో 2 సంవత్సరాల క్రితం వారి వయస్సుల నిష్పత్తి ........

(1) 7 : 2 (2) 4 : 1

(3) 2 : 7 (4) 1 : 4

96. If 2 m. 60 cm cloth is required for one shirt, then the cloth required for 7 shirts is ..............

(1) 14 m. 80 cms

(2) 18 m. 20 cms

(3) 15 m. 20 cms

(4) 16 m. 80 cms

ఒక చొక్కాకు 2 మీ. 60 సెం.మీ. గుడ్డ అవసరమైనచో 7 చొక్కాలకు అవసరమగు గుడ్డ ..........

(1) 14 మీ. 80 సెం.మీ.

(2) 18 మీ. 20 సెం.మీ.

(3) 15 మీ. 20 సెం.మీ.

(4) 16 మీ. 80 సెం.మీ.

indiavidya.com



97. The value of $\sqrt{1.44 \times 6.25}$ is ..........

$\sqrt{1.44 \times 6.25}$ యొక్క విలువ .........

(1) 2
(2) 1
(3) 4
(4) 3

98. If $x$, $y$, $z$ are any three rational numbers and if $x > y$, $y > z$, then $x > z$. This property is known as .....

(1) Law of Tricotomy
(2) Transitive Property
(3) Associative Property
(4) Closure Property

$x$, $y$, $z$ లు ఏవేని మూడు అకరణీయ సంఖ్యలై, $x > y$, $y > z$ అయిన $x > z$ అవుతుంది. ఈ ధర్మానికి గల పేరు .........

(1) వర్గత్రయ విభజన ధర్మం
(2) సంక్రమణ ధర్మం
(3) సహచర ధర్మం
(4) సంవృత ధర్మం

99. A school has 560 students. If the number of girls is $14\frac{2}{7}\%$ of the number of boys, then the number of girls in the school is ..............

ఒక పాఠశాలలో 560 మంది విద్యార్థులు కలరు. వారిలో బాలికల సంఖ్య బాలురసంఖ్యకు $14\frac{2}{7}\%$ అయిన ఆ పాఠశాలలోని బాలికల సంఖ్య

(1) 320
(2) 80
(3) 70
(4) 490

100. If a clock shows 8 o'clock, then the angle between the two hands is .......

గడియారములో 8 గంటలప్పుడు రెండు ముళ్ళ మధ్యకోణము

(1) $240^0$
(2) $120^0$
(3) $145^0$
(4) $125^0$

101. To represent equal numerical values, same type of diagrams are used in ..............

(1) bar diagrams
(2) pie diagrams
(3) sectors
(4) pictographs

సమాన సంఖ్య విలువలను సూచించుటకు ఒకే రకమైన బొమ్మలు ఉపయోగించు చిత్రము

(1) కమ్మీ చిత్రాలు
(2) వృత్తాకార రేఖాచిత్రాలు
(3) సెక్టారులు
(4) పట చిత్రాలు

102. There are some bags, where 21 bags are kept in each room. If the bags are kept in 16's and 20's per room, 4 bags are left out. The total number of bags that are there in all is ........

ఒక్కొక్క గదిలో 21 చొప్పున కొన్ని ధాన్యపు బస్తాలు కలవు. ఆ బస్తాలను ఒక్కొక్క గదిలో 16 లేక 20 బస్తాలు ఉండేటట్లు చేయగా ప్రతిసారి 4 బస్తాలు మిగిలిన మొత్తం బస్తాల సంఖ్య .........

(1) 48
(2) 80
(3) 84
(4) 76

indiavidya.com



103. The value of $\frac{9}{-17} \times \left(\frac{3}{7} - \frac{4}{5}\right)$ is

$\frac{9}{-17} \times \left(\frac{3}{7} - \frac{4}{5}\right)$ విలువ

(1) $\frac{-117}{595}$

(2) $\frac{117}{595}$

(3) $\frac{595}{117}$

(4) $\frac{-595}{117}$

104. The ratio between Rs. 2 and 60 paise is ...............

రూ. 2 మరియు 60 పైసల మధ్య నిష్పత్తి ........

(1) 1 : 30
(2) 30 : 1
(3) 10 : 3
(4) 3 : 10

105. If one angle is the average of the other two angles and the difference between the greatest and least angles is $60^0$, then the formed triangle is called ...............

(1) an isosceles triangle
(2) an equilateral triangle
(3) a right angled triangle
(4) a right angled isosceles triangle

ఒక త్రిభుజములోని ఒక కోణము మిగిలిన రెండు కోణాల సరాసరి మరియు గరిష్ఠ, కనిష్ఠ కోణాల మధ్య బేధము $60^0$ అయిన ఆ త్రిభుజము

(1) ఒక సమద్వి బాహుత్రిభుజం
(2) ఒక సమబాహుత్రిభుజం
(3) ఒక లంబకోణ త్రిభుజం
(4) ఒక సమద్విబాహు లంబకోణ త్రిభుజం

106. The difference between the largest 6 digit number and the smallest 5 digit number is ....

ఆరు అంకెల మిక్కిలి పెద్ద సంఖ్యకు, ఐదు అంకెల మిక్కిలి చిన్న సంఖ్యకు గల బేధము

(1) 999998
(2) 888888
(3) 988888
(4) 989999

107. The summer vacation was declared for all the schools from April $24^{th}$. If the vacation is for 49 days, then the schools reopen on ...............

(1) June $11^{th}$
(2) June $12^{th}$
(3) June $10^{th}$
(4) June $13^{th}$

అన్ని పాఠశాలలకు ఏప్రియల్ 24 వ తేదినుండి వేసవి సెలవులు ప్రకటించారు, సెలవులు 49 రోజులైన పాఠశాలలు పునఃప్రారంభముగు తేది .........

(1) జూన్, 11
(2) జూన్, 12
(3) జూన్, 10
(4) జూన్, 13

108. If two-thirds, half and one-seventh of a number is added to itself, the result is 37. Then the number is ........

ఒక సంఖ్య యొక్క 2/3 వ భాగము, సగము మరియు 1/7 వ భాగము ఆ సంఖ్యకు కలిపినచో దాని విలువ 37 అయిన, ఆ సంఖ్య ..........

(1) $14\frac{2}{97}$ (2) $16\frac{2}{97}$

(3) $18\frac{2}{97}$ (4) $15\frac{1}{97}$

indiavidya.com



109. The value of a vehicle depreciates every year by 5%. If the present value of the vehicle is Rs. 50,000, then its value after two years (in rupees) is ..............

ఒక వాహనము యొక్క ప్రస్తుత విలువ రూ. 50,000 లు ప్రతిసంవత్సరము వాహన విలువ 5% తగ్గినచో రెండు సంవత్సరముల తరువాత దాని విలువ (రూ. లలో)

(1) 45,125 (2) 47,500
(3) 52,500 (4) 54,875

110. The center and end points of an arc of a circle are collinear. The arc is called as ...............

(1) diameter
(2) chord
(3) major arc
(4) semicircle

ఒక వృత్త చాపము యొక్క చివరి బిందువులు, ఆ వృత్తకేంద్రము సరేఖీయాలయితే ఆ చాపము

(1) వ్యాసము
(2) జ్యా
(3) అధిక వృత్తఖండము
(4) అర్ధవృత్తము

111. If $\frac{b}{a}=2$ and $\frac{c}{b}=3$, then the value of $\frac{a+b}{b+c}$ is ...............

$\frac{b}{a}=2$ మరియు $\frac{c}{b}=3$ అయిన $\frac{a+b}{b+c}$ విలువ

(1) $\frac{3}{4}$ (2) $\frac{2}{3}$
(3) $\frac{3}{8}$ (4) $\frac{3}{2}$

112. The cost of 4 dozen papers is Rs. 24. The cost of 1 score of papers (in rupees) is ..............

నాలుగు డజన్ల కాగితముల వెల రూ. 24 అయిన ఒక స్కోరు కాగితముల వెల (రూ.లలో)

(1) 40
(2) 20
(3) 10
(4) 42

113. The perimeter of a semicircle is 36 cms. Its diameter (in centimeters) is ...........

అర్ధవృత్తము చుట్టుకొలత 36 సెం.మీ. అయిన దాని వ్యాసము (సెం.మీ.లలో)

(1) 7
(2) 14
(3) 22
(4) 35

114. The value of 0.2727........... + 0.7373........ is ...........

0.2727........... + 0.7373....... విలువ

(1) 1.001
(2) 1.01
(3) 1.0202..........
(4) 1.0101........

indiavidya.com



115. The author of 'Pancha Siddhantika' is ............

(1) Aryabhatta
(2) Varahamihira
(3) Bhaskaracharya
(4) Brahmagupta

"పంచ సిద్ధాంతిక" గ్రంథకర్త

(1) ఆర్యభట్ట
(2) వరాహమిహిరుడు
(3) భాస్కరాచార్య
(4) బ్రహ్మగుప్త

116. The terminal competency to be achieved in Geometry at the primary stage is ............

(1) to understand the types of triangles
(2) to draw a circle when radius is given
(3) to draw an angle equal to the given angle
(4) to express the concept of a circle and technical words associated with it

ప్రాథమిక స్థాయిలో జ్యామితిలో సాధించవలసిన అంతిమ సామర్థ్యం

(1) త్రిభుజ రకాలను అవగాహన చేసుకోనుట
(2) వ్యాసార్ధము యిచ్చినచో వృత్తము గీయుట
(3) ఇచ్చిన కోణమునకు సమానమైన కోణము గీయుట
(4) వృత్తభావనను, దానికి సంబంధించిన పారిభాషిక పదాలను గూర్చి వెల్లడించుట

117. Students are asked to find the various characteristics of a rectangle by using a geometric box. The teaching method adopted is the ......

(1) playway method
(2) problem solving method
(3) Heuristic method
(4) project method

గణిత పరికరాల పెట్టెను ఉపయోగించి దీర్ఘచతురస్రం యొక్క వివిధ లక్షణాలను కనుగొనమని విద్యార్థులను కోరిన, చేపట్టిన బోధనా పద్ధతి

(1) క్రీడా పద్ధతి
(2) సమస్య పరిష్కార పద్ధతి
(3) అన్వేషణ పద్ధతి
(4) ప్రాజెక్ట్ పద్ధతి

118. In the lesson plan presently being prepared in schools, the aspect to be indicated after content analysis is ....

(1) teaching learning activities
(2) competencies to be achieved
(3) teaching learning material
(4) evaluation

ప్రస్తుతం పాఠశాలల్లో తయారు చేయబడుతున్న పాఠ్య పథకంలో విషయ విశ్లేషణ తర్వాత సూచించవలసిన అంశం

(1) బోధనాభ్యసన కృత్యములు
(2) సాధించ వలసిన సామర్థ్యాలు
(3) బోధనాభ్యాసన సామగ్రి
(4) మూల్యాంకనం

indiavidya.com

indiavidya.com



**119.** "Student verifies the outcome when two fractions are multiplied". This specification belongs to the objective of ..................

(1) understanding
(2) knowledge
(3) application
(4) skill

''రెండు భిన్నాలను గుణించగా వచ్చిన ఫలితాన్ని విద్యార్థి సరిచూచును'' ఇది ఈ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ

(1) అవగాహన
(2) జ్ఞానము
(3) వినియోగము
(4) నైపుణ్యము

**120.** To evaluate a text book as per the Hunter's score card, the content is to be assessed for ............ points.

హంటర్స్ స్కోర్ కార్డు ఆధారంగా ఒక పాఠ్యపుస్తకాన్ని మూల్యాంకనం చేయడానికి పాఠ్య విషయాన్నిఇన్ని పాయింట్లకు మదింపు చేయవచ్చు

(1) 50
(2) 250
(3) 100
(4) 300

indiavidya.com

indiavidya.com

## PART-V
## ENVIRONMENTAL STUDIES

**BOOKLET A**

**121.** Examine the following :

A) The tip of the tongue – sweet taste
B) The back of the tongue – sour taste
C) The edges of the tongue – bitter taste
D) The middle of the tongue – salty taste

Identify the correct pairs :
సరియైన జతను గుర్తింపుము.

A) నాలుక చివర - తీపి
B) నాలుక వెనుక - పులుపు
C) నాలుక అంచులు - చేదు
D) నాలుక మధ్యభాగం - ఉప్పు

(1) A), C)
(2) B), D)
(3) B), C)
(4) A), D)

**122.** The first-aid kit in a classroom contains tartaric acid, iodine, antiseptic lotion and potassium permanganate. The item/items you use to give first-aid to the victim of scorpion bite is/are ..........

(1) iodine
(2) potassium permanganate or tartaric acid
(3) antiseptic lotion
(4) antiseptic lotion and iodine

తరగతి గదిలో ఉన్న ప్రథమ చికిత్సా పేటికలో, టార్టారిక్ ఆమ్లము, అయొడిన్, ఏంటిసెప్టిక్ లోషన్ మరియు పొటాషియం పర్మాంగనేటు ఉన్నవి. తేలుకుట్టిన వ్యక్తికి ప్రథమ చికిత్స చేయటానికి నీవు ఉపయోగించేది లేక ఉపయోగించేవి.

(1) అయొడిన్
(2) పొటాషియం పర్మాంగనేటు లేక టార్టారిక్ ఆమ్లము
(3) ఏంటిసెప్టిక్ లోషన్
(4) ఏంటిసెప్టిక్ లోషన్ మరియు అయొడిన్

**123.** The number of players and extra players present in a kabaddi team respectively are ............

ఒక కబడ్డీ జట్టులోని, ఆట గాళ్ళు మరియు అదనపు ఆటగాళ్ళ సంఖ్య వరుసగా

(1) 5, 2
(2) 6, 4
(3) 7, 5
(4) 8, 2

**124.** Examples for pollination by water and pollination by wind respectively are ............

(1) hydrilla, maize
(2) wheat, vallisneria
(3) drosera, paddy
(4) eichornia, pistia

నీటి ద్వారా మరియు గాలి ద్వారా జరిగే పరాగ సంపర్కానికి ఉదాహరణలు వరుసగా ........

(1) హైడ్రిల్లా, మొక్కజొన్న
(2) గోధుమ, వాలిస్నేరియా
(3) డ్రాసిరా, వరి
(4) ఐకార్నియా, పిస్టియా

**125.** Skeleton of a man : bones : : skeleton of leaf : ..........

(1) chlorophyll
(2) veins
(3) xylem
(4) stomata

మానవ అస్థిపంజరము : ఎముకలు : : ఆకుయొక్క అస్థి పంజరము : .........

(1) పత్రహరితము
(2) ఈనెలు
(3) దారుకణజాలము
(4) పత్రరంధ్రాలు

indiavidya.com



**126.** A farmer collected 'sword suckers' to grow in his field. The crop is .......
(1) potato
(2) turmeric
(3) plantain
(4) sweet potato

ఒక రైతు, తన పొలంలో ఒక పంట పెంచడానికి పిలకలను సేకరించాడు. అతను వేసే పంట
(1) బంగాళాదుంప
(2) పసుపు
(3) అరటి
(4) చిలగడ దుంప

**127.** The skin disease caused due to vitamin deficiency is ...........
(1) Pellagra
(2) Eczema
(3) Acne
(4) Measles

విటమిన్ల లోపం వలన కలిగే చర్మ వ్యాధి
(1) పెల్లాగ్రా
(2) ఎక్జిమా
(3) మొటిమలు
(4) తట్టు

**128.** A farmer has a field with sand soil in coastal region. Suggest a suitable crop which can be grown in his field.
(1) Turmeric
(2) Sugarcane
(3) Chillies
(4) Casuarina

ఒక రైతుకు సముద్ర తీర ప్రాంతంలో ఇసుకనేల కల్గిన పొలము ఉంది. ఆ పొలములో పెంచుటకు అనువైన పంటను సూచించుము.
(1) పసుపు
(2) చెరకు
(3) మిరప
(4) సరుగుడు

**129.** A person wishes to stay in a forest and study the life of wild animals. The type of the house he has to live in is .....
(1) a tent house
(2) a mud house
(3) a stilt house
(4) a hut

అడవిలో నివసిస్తూ, అడవి మృగాల గురించి అధ్యయనం చేయాలనుకునే వ్యక్తి, ఈ రకానికి చెందిన ఇంటిలో నివశించాలి
(1) గుడారం ఇల్లు
(2) మట్టి ఇల్లు
(3) మంచె ఇల్లు
(4) గుడిసె

**130.** The abundant presence of these plants decreases the nitrogen percentage in the air.
(1) leguminous plants
(2) plantains
(3) water hyacinth
(4) coconut

ఈ మొక్కలు సమృద్ధిగా ఉన్నప్పుడు గాలిలోని నత్రజని శాతం తగ్గుతుంది
(1) లెగ్యుమినోసి మొక్కలు
(2) అరటి
(3) గుర్రపుడెక్క
(4) కొబ్బరి

**131.** The gas that destroys chlorophyll in plant leaves is ...........

మొక్క ఆకులలోని పత్రహరితాన్ని నాశనం చేసే వాయువు
(1) $CO_2$
(2) $SO_3$
(3) $H_2S$
(4) $SO_2$

indiavidya.com

132. Pick up the wrong statement with reference to water.

(1) It is not an element.
(2) It is a good conductor of electricity.
(3) $2H_2 + O_2 \longrightarrow 2H_2O$.
(4) It has a constant ratio of hydrogen and oxygen.

నీటికి సంబంధించి తప్పుగా పేర్కొనబడినది

(1) అది మూలకము కాదు
(2) అది మంచి విద్యుద్వాహకము
(3) $2H_2 + O_2 \longrightarrow 2H_2O$.
(4) దీనిలో హైడ్రోజన్, ఆక్సిజన్‌ల నిష్పత్తి స్థిరంగా ఉంటుంది

133. Examine the following statements.

i) Need not clean toilet daily.
ii) White washing of a house to be taken up periodically.
iii) Store the garbage in the dustbin only forever.
iv) Water and food vessels must be covered with lids.

Identify the correct responses from the following options.

క్రింది వాక్యములను పరిశీలించండి

i) ప్రతిరోజు మరుగు దొడ్డిని శుభ్రపరచనవసరం లేదు
ii) నిర్ణీత వ్యవధిలో ఇంటికి తప్పకుండా వెల్ల వేయాలి
iii) చెత్త, చెదారాన్ని ఎల్లప్పుడూ చెత్తబుట్టలోనే నిల్వచేయాలి
iv) నీరు మరియు ఆహారపదార్థాల పాత్రలపై మూతలు పెట్టాలి

సరియైన జవాబులను గుర్తించండి.

(1) i), iii) (2) i), iv)
(3) ii), iv) (4) iii), iv)

134. Latitudes and longitudes on a globe are ............

(1) latitudes are horizontal imaginary lines and longitudes are vertical imaginary lines
(2) latitudes are vertical imaginary lines and longitudes are horizontal imaginary lines
(3) both latitudes and longitudes are horizontal imaginary lines
(4) both latitudes and longitudes are vertical imaginary lines

గ్లోబుపైగల అక్షాంశ, రేఖాంశములు

(1) అక్షాంశములు అడ్డంగాగీయబడిన ఊహారేఖలు మరియు రేఖాంశములు నిలువుగా గీయబడిన ఊహారేఖలు
(2) అక్షాంశములు నిలువుగా గీయబడిన ఊహారేఖలు మరియు రేఖాంశములు అడ్డంగా గీయబడిన ఊహారేఖలు
(3) అక్షాంశ, రేఖాంశములు రెండూ అడ్డంగా గీయబడిన ఊహారేఖలు
(4) అక్షాంశ, రేఖాంశములు రెండూ నిలువుగా గీయబడిన ఊహారేఖలు

indiavidya.com

indiavidya.com



135. 'Gramasabha' means ............

(1) it is a meeting in which the sarpanch and all ward members participate

(2) it is a meeting headed by the sarpanch in which all the people of a village attend

(3) it is a meeting of sarpanch and the upasarpanch with village secretary and other employees of the grama panchayat

(4) it is a meeting headed by the sarpanch in which all ward members, youth associations and caste heads attend

'గ్రామ సభ' అనగా

(1) గ్రామసర్పంచ్ మరియు వార్డుసభ్యులందరూ పాల్గొనే సమావేశం

(2) గ్రామసర్పంచ్ అధ్యక్షతన గ్రామప్రజలందరూపాల్గొనేసభ

(3) గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామకార్యదర్శి మరియు ఇతరగ్రామపంచాయితి ఉద్యోగుల సమావేశం

(4) గ్రామసర్పంచ్ అధ్యక్షతన, వార్డు సభ్యులందరు, యువజన సంఘాలు మరియు కులపెద్దాలు పాల్గొనేసభ

136. 'Shravanbelagola', and 'Mahabalipuram', the historical places are located respectively in these states.

(1) Andhra Pradesh, Tamil Nadu

(2) Kerala, Karnataka

(3) Tamil Nadu, Karnataka

(4) Karnataka, Tamil Nadu

'శ్రావణబెళగోళ', 'మహాబలిపురం' అను చారిత్రక ప్రదేశాలు వరుసగా ఈ రాష్ట్రాలలో కలవు

(1) ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు

(2) కేరళ, కర్నాటక

(3) తమిళనాడు, కర్నాటక

(4) కర్నాటక, తమిళనాడు

137. The area of India is ............

(1) 3.28 million sq. kms

(2) 32.8 million sq. kms

(3) 3.28 billion sq. kms

(4) 32.8 billion sq. kms

భారతదేశం యొక్క వైశాల్యం

(1) 3.28 మిలియన్ చ.కిమీ.

(2) 32.8 మిలియన్ చ.కిమీ.

(3) 3.28 బిలియన్ చ.కిమీ.

(4) 32.8 బిలియన్ చ.కిమీ.

indiavidya.com

indiavidya.com



**138.** Read the following and identify the correct pair :

A) Kuchipudi – Tamil Nadu

B) Bhangra – Punjab

C) Bharatanatyam–Andhra Pradesh

క్రింది వాటిని చదవి సరిగా ఉన్న జతను గుర్తించండి.

A) కూచిపూడి – తమిళనాడు

B) భాంగ్రా – పంజాబ్

C) భరతనాట్యం – ఆంధ్ర ప్రదేశ్

(1) B), C)

(2) A), C)

(3) A), B)

(4) B) only

**139.** Eastern and western ghats of peninsular plateau meet here.

(1) Seshachala hills

(2) Nallamala mountains

(3) Nilgiri mountains

(4) Papi hills

ద్వీపకల్ప పీఠభూమికి గల తూర్పు, పశ్చిమ కనుములు రెండూ ఇక్కడ కలుస్తాయి

(1) శేషాచలం కొండలు

(2) నల్లమల కొండలు

(3) నీలగిరి కొండలు

(4) పాపి కొండలు

**140.** The hot deserts are situated between these latitudes on either side of the equator.

ఉష్ణమండల ఎడారులు, భూమధ్య రేఖకు ఇరువైపులా ఈ అక్షాంశముల మధ్య కలవు

(1) $15^0 - 30^0$

(2) $30^0 - 45^0$

(3) $5^0 - 15^0$

(4) $0^0 - 5^0$

**141.** Health, revenue, fire services and education belong to this category.

(1) All are ordinary services.

(2) All are emergency services.

(3) Health and fire services are emergency services, revenue and education services are ordinary services.

(4) Health and fire services are ordinary services; revenue and education services are emergency services.

వైద్యం, రెవెన్యూ, అగ్నిమాపక సేవ మరియు విద్య అనునవి ఈ రకమైన సేవలు

(1) అన్నీ సాధారణ సేవలు

(2) అన్నీ అత్యవసర సేవలు

(3) వైద్య మరియు అగ్నిమాపక సేవలు అత్యవసర సేవలు; రెవెన్యూ మరియు విద్యా సేవలు సాధారణ సేవలు

(4) వైద్య మరియు అగ్నిమాపక సేవలు సాధారణ సేవలు; రెవెన్యూ మరియు విద్యా సేవలు అత్యవసర సేవలు

indiavidya.com

indiavidya.com



142. The popular names of Gopal Krishna Gokhale and Dadabhai Naoroji respectively are ...........

(1) Iron man, Punjab Kesari

(2) Grand old man of India; Iron man

(3) Punjab Kesari; Socrates of Maharashtra

(4) Socrates of Maharashtra; Grand old man of India

గోపాల కృష్ణగోఖలే మరియు దాదాభాయ్ నౌరోజీలకు గల ప్రసిద్ధమైన పేర్లు వరుసగా

(1) ఉక్కు మనిషి, పంజాబ్ కేసరి

(2) గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ ఇండియా; ఉక్కు మనిషి

(3) పంజాబ్ కేసరి, మహారాష్ట్ర సోక్రటీస్

(4) మహారాష్ట్ర సోక్రటీస్, గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ ఇండియా

143. This is not an organ of the United Nations Organization.

(1) The Secretariat

(2) The General Assembly

(3) The World Health Organization

(4) The International Court of Justice

ఇది ఐక్యరాజ్య సమితి యొక్క అంగముకాదు

(1) సచివాలయం

(2) సర్వప్రతినిధిసభ

(3) ప్రపంచ ఆరోగ్య సంస్థ

(4) అంతర్జాతీయ న్యాయస్థానం

144. Examine the following and identify the mismatch :

A) Mud house – Rajastan

B) Igloo – Lake

C) Sky scraper – Big city

క్రింది వాటిని పరిశీలించండి

A) మట్టి ఇల్లు - రాజస్తాన్

B) ఇగ్లూ - సరస్సు

C) బహుళ అంతస్తుల భవనం - పెద్దనగరం

తప్పుగా ఉన్న జతను గుర్తించండి

(1) C) only

(2) B) only

(3) A) only

(4) C) and A)

indiavidya.com

indiavidya.com



145. The product of science is indicated by .........

(1) the scientific method of inquiry
(2) accumulated and systematized body of knowledge
(3) the scientific attitude
(4) gathering of data

విజ్ఞాన శాస్త్ర ఉత్పత్తి ఈ విధంగా సూచింపబడుతుంది

(1) శాస్త్రీయ పద్ధతిలో అన్వేషణ
(2) ప్రోగుచేయబడిన మరియు క్రమబద్ధం చేయబడిన జ్ఞానం
(3) శాస్త్రీయ వైఖరి
(4) దత్తాంశ సేకరణ

146. Most important initial step towards achievement of an aim is ...........

(1) skill
(2) ability
(3) objective
(4) goal

ఉద్దేశ్యం (aim) సాధనలో ఇది అతి ముఖ్యమైన ప్రథమ సోపానం

(1) నైపుణ్యం
(2) సామర్థ్యం
(3) లక్ష్యం
(4) గమ్యం

147. The method that helps in developing manipulative skills among the students is ...........

(1) lecture method
(2) historical method
(3) laboratory method
(4) lecture cum demonstration method

విద్యార్థులలో హస్త లాఘవ నైపుణ్యాలు పెంపొందించడానికి సహాయ పడే పద్ధతి

(1) ఉపన్యాస పద్ధతి
(2) చారిత్రక పద్ధతి
(3) ప్రయోగశాల పద్ధతి
(4) ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

148. The arrangements that shows the creatures living on the land is ........

(1) aquarium
(2) terrarium
(3) herbarium
(4) vivarium

భూచరాల అమరికను చూపేది

(1) ఆక్వేరియం
(2) టెర్రేరియం
(3) హెర్బేరియం
(4) వివేరియం

indiavidya.com

149. The plan meant for evaluating the learning outcomes of the students in the classroom is called ............

(1) unit plan

(2) subject plan

(3) lesson plan

(4) year plan

తరగతి గదిలో విద్యార్థుల అభ్యసనా ఫలితాన్ని మూల్యాంకనం చేయడానికి తగిన ప్రణాళిక

(1) యూనిట్ ప్రణాళిక

(2) విషయ ప్రణాళిక

(3) పాఠ్య ప్రణాళిక

(4) వార్షిక ప్రణాళిక

150. The evaluation that is used for grading purpose is called ............

(1) formative evaluation

(2) summative evaluation

(3) diagnostic evaluation

(4) grading evaluation

తరగతుల వారీగా (grading purpose) మూల్యాంకన చేయడానికి ఉపయోగించే పద్ధతి

(1) నిర్మాణాత్మక మూల్యాంకనం

(2) సంకలనాత్మక మూల్యాంకనం

(3) లోప నిర్ధారణ మూల్యాంకనం

(4) గ్రేడింగ్ మూల్యాంకనం

indiavidya.com